JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । బుధవారం 24-01-2026
Medchal - Malkajgiri । Wednesday 21-01-2026
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 235
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 235 । Pages : 8 । ₹: 5

**విలేకర్లు కావలెను**

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me

jayabheripaper@gmail.com





2 లో

## గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు
# కేంద్రంగా హైదరాబాద్

- ఏఐతో తెలంగాణలో పౌర సేవలను సమర్థవంతంగా మారుస్తాం: సీఎం రేవంత్ రెడ్డి
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తెలంగాణ
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామ్యానికి సౌదీ సంస్థ ఆసక్తి
- భవిష్యత్‌కు ప్రతిభా కేంద్రంగా తెలంగాణ: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**జయభేరి, హైదరాబాద్ :**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను వినియోగించి తెలంగాణలో పౌర సేవలను మరింత సమర్థవంతంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) ఆధ్వర్యంలో దావోస్‌లో నిర్వహించిన 'ఇంటెలిజెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ బిల్డింగ్ కంపెటిటివ్ నెస్' అంశంపై జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... రైతు భరోసా వంటి సబ్సిడీల ట్రాకింగ్ నుంచి మొదలుకుని ఆస్తి పన్ను వసూళ్లు, మహిళలకు అందించే సంక్షేమ పథకాల అమలు, పట్టణ మున్సిపల్ సమస్యల పరిష్కారం వరకు అనేక రంగాల్లో ఏఐ ఆధారిత పరిష్కారాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని వెల్లడించారు.

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తెలంగాణ**

వ్యవస్థలోని మేధస్సే ఒకవైపు సమస్యగా, మరోవైపు పరిష్కారంగా మారుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఏఐని సరైన దిశలో వినియోగిస్తే పాలన మరింత సమర్థవంతంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అధునాతన ఏఐ యుగంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉండలేవని...ముందస్తు చర్యలు తీసుకోవడం, వేగంగా నిర్ణయాలు అమలు చేయడమే కీలకమని ఏఐ ప్రభావం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా వివరించారు.2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు కేంద్రంగా హైదరాబాద్**

ప్రస్తుతం హైదరాబాద్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు కేంద్రంగా మారిందని...అన్ని రంగాలకు చెందిన అగ్రశ్రేణి కంపెనీలు తెలంగాణలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా ఉండాలంటే మేధోవంతమైన వ్యవస్థలను నిర్మించాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

...మిగతాది 2 లో

## నితిన్ నబీన్ నా బాస్
# నేను కార్యకర్తను



2 లో

**జయభేరి, న్యూఢిల్లీ:**

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ మంగళవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. బీజేపీ జాతీయ అధ్యక్ష పదవికి పార్టీలో జరిగిన సంస్థాగత ఎన్నికల్లో నితిన్ నబీన్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయింది. దీంతో ప్రస్తుతం బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా స్థానంలోకి ఆయన వచ్చారు. బీజేపీకి 12వ అధ్యక్షుడిగా నిలిచారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కొత్త అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు స్వీకరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... నితిన్ నబీన్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. నితిన్ నబిన్‌ను "మిలీనియల్"గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఆయన భారతదేశంలో ఎన్నో మార్పులను చూసిన తరానికి చెందినవారని పేర్కొన్నారు. పార్టీ విషయానికి వస్తే, నితిన్ నబీన్ తన బాస్ అని... పార్టీలో తాను కార్యకర్తను మాత్రమేనని చెప్పారు. "రాబోయే 25 సంవత్సరాలు చాలా ముఖ్యమైనవి. ఈ కాలంలోనే అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాల్సి ఉంది...

# ఒక్కో జాబ్ రూ.1 కోటి లంచం



2 లో

- రూ.366 కోట్ల భారీ కుంభకోణం
- మంత్రిపై ఈడీ ఆరోపణలు
- లంచం సొమ్ము ఎక్కడికి వెళ్లింది?

**జయభేరి, తమిళనాడు :**

తమిళనాడు రాజకీయాల్లో ఉద్యోగాల కుంభకోణం సంచలనం సృష్టిస్తోంది. తమిళనాడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై శాఖ అవినీతి కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ నేపథ్యంలోనే తమిళనాడు మున్సిపల్ శాఖ మంత్రి కెఎన్ నెహ్రూ, ఆయన అనుచరులకు సంబంధించి దాదాపు రూ.366 కోట్ల మనీ లాండరింగ్, అవినీతికి సంబంధించిన తాజా ఆధారాలను ఈడీ అధికారులు వెల్లడించారు. తమిళనాడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి, నీటి సరఫరా శాఖలో ఉద్యోగుల బదిలీలు, నియామకాల పేరుతో భారీ వసూళ్లు జరిగినట్లు ఈడీ నిర్ధారించింది.



## జూబ్లీహిల్స్
# పీఎస్ వద్ద ఉత్కంఠ

- కొనసాగుతున్న మాజీమంత్రి హరీశ్ రావు విచారణ
- ఎన్ని విచారణలకు పిలిచినా నిన్ను విడిచిపెట్టను రేవంత్ రెడ్డి
- నీ కుంభ కోణాలు బయటపెడుతూనే ఉంటాం
- నీ కుంభ కోణాలు బయటపెడుతూనే ఉంటాం

**జయభేరి, హైదరాబాద్ :**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీమంత్రి హరీశ్ రావు సిట్ విచారణ కొనసాగుతుంది.జూబ్లీహిల్స్ పీఎస్ లో విచారణకు హాజరైన హరీశ్ రావు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో విచారణ జరుగుతుంది. ఉదయం 11 గంటల నుంచి మాజీమంత్రి హరీశ్ రావును విచారిస్తున్నారు. ఇకపోతే విచారణకు మాజీమంత్రి హరీష్‌రావు ఒక్కడినే పోలీసులు అనుమతించారు. మరోవైపు హరీశ్ రావు తరఫు న్యాయవాదిని పోలీసులు అనుమతించలేదు. సీపీ సజ్జనార్ నేతృత్వంలోని

...మిగతాది 2 లో

## ఒక్క మీటింగ్‌తో ఏపీకి
# లక్ష కోట్ల పెట్టుబడులు





- విశాఖలో ఆర్ఎంజెడ్ కంపెనీ పెట్టుబడులు
- టేకులోడు వద్ద ఆర్ఎంజెడ్ గ్రూప్ భారీ పెట్టుబడులు
- దావోస్‌లో సత్తా చాటిన మంత్రి నారా లోకేశ్

**జయభేరి, విజయవాడ, జనవరి 20 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఏపీ విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి టీజీ భరత్‌లు దావోస్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. గతంలో దావోస్ పర్యటనలో భాగంగా భారీగా పెట్టుబడులను సాధించిన సీఎం చంద్రబాబు

...మిగతాది 2 లో

## మున్సిపల్ బరిలో తెలంగాణ జాగృతి



**జయభేరి, హైదరాబాద్ :**

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సుమారు 20 నుంచి 30 స్థానాల్లో తమ అభ్యర్థులను దింపేందుకు కవిత వ్యూహరచన చేస్తున్నారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఆమె నివాసంలో ఆశావహులతో సమావేశమయ్యారు. నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థుల ప్రకటన వెలువడనుంది. సొంత గడ్డపై సత్తా చాటాలని చూస్తున్న జాగృతి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుపై పోటీ చేసే అవకాశం ఉంది.

# రైతులకు సర్కార్ గుడ్ న్యూస్




**జయభేరి, హైదరాబాద్, జనవరి 20 :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వస్తోంది. దీనిలో భాగంగానే రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకాన్ని కొనసాగిస్తుండగా.. ఇటీవల సబ్సిడీపై యంత్రాలను కొనుగోలు చేసే విధంగా మరో పథకాన్ని ప్రారంభించారు. దీని ద్వారా వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై కొనుగోలు చేసేందుకు వీలు ఉంటుంది. తాజాగా మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ మండల వ్యవసాయ శాఖ ద్వారా పలు యంత్రాలను సబ్సిడీలో విక్రయించేందుకు దరఖాస్తులను ఆహ్వానించారు.తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం యాంత్రీకరణ పథకాన్ని ముమ్మరంగా అమలు చేస్తోంది. సాగు పనుల్లో కూలీల కొరతను

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## కేంద్రంగా హైదరాబాద్

ఈ సదస్సులో స్మార్ట్ ఫ్యాక్టరీలు, స్థిరమైన ఇంధన వ్యవస్థలు, ఏఐ ఆధారిత సేవలు, స్మార్ట్ సిటీల నిర్మాణంపై ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న ఉత్తమ విధానాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఈజిప్ట్ పెట్టుబడులు, విదేశీ వాణిజ్య మంత్రి హస్సన్ ఎల్కహతీబ్, ఎమరాల్డ్ ఏఐ సీఈఓ వరుణ్ శివరామ్, ప్రపంచ మేధోసంపత్తి సంస్థ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంగ్, జర్మనీ డిజిటల్ మంత్రిత్వ శాఖ మంత్రి కార్ స్టెన్ వైల్డ్ బెర్గర్, నోకియా సీఈఓ జస్టిన్ హోటార్డ్, హిటాచి సీఈఓ తోషియాకి టోకునాగా సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

**యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామ్యానికి సౌదీ సంస్థ ఆసక్తి**

సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థ 'ఎక్స్ పర్టైజ్' స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామయ్యేందుకు ఆసక్తి వ్యక్తం చూపింది. సంస్థ ప్రెసిడెంట్ , సీఈఓ మొహమ్మద్ ఆశిఫ్, దావోస్‌లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... విద్యా వ్యవస్థకు ఉద్యోగ అవకాశాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాలనే లక్ష్యంతోనే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు, ప్రాక్టికల్ శిక్షణ అందించడమే స్కిల్ యూనివర్సిటీ ప్రధాన ఉద్దేశమని సీఎం అన్నారు.

**భవిష్యత్‌కు ప్రతిభా కేంద్రంగా తెలంగాణ: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

2047 విజన్‌కు అనుగుణంగా తెలంగాణను భవిష్యత్‌కు సిద్ధమైన ప్రతిభా కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుచెప్పారు. ప్రాథమిక విద్య, ఆధునిక నైపుణ్యాలు, శిక్షణ, మెంటార్‌షిప్ ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యం సాధించడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. భారతదేశంలో పూర్తిగా పరిశ్రమల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న తొలి విశ్వవిద్యాలయం స్కిల్ యూనివర్సిటీయేనని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

**యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీతో భాగస్వామ్యం:ఎక్స్ పర్టైజ్ సంస్థ సీఈఓ**

ప్రతి ఏటా సుమారు 5వేల మంది నైపుణ్య కలిగిన సిబ్బందిని నియమించుకునే అవసరం తమకు ఉందని, ఆ అవసరాలను తీర్చేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో భాగస్వామ్యం చేసుకోవాలని ఎక్స్ పర్టైజ్ సంస్థ సీఈఓ మొహమ్మద్ ఆశిఫ్ ప్రతిపాదించారు. అవసరమైన అన్ని విభాగాల్లో శిక్షణను యూనివర్సిటీ తో కలిసి ప్రారంభించాలనుకుంటున్నామని ఎక్స్ పర్టైజ్ సంస్థ సీఈఓ మొహమ్మద్ ఆశిఫ్ స్పష్టం చేశారు. మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో ఈ సంస్థ, పెట్రో కెమికల్స్, ఆయిల్ అండ్ గ్యాస్, ఎరువులు, స్టీల్, సిమెంట్ , వాటర్ ట్రీట్ మెంట్ , విద్యుత్ ఉత్పత్తి వంటి నైపుణ్యాధారిత రంగాల్లో ప్లాంట్ నిర్వహణ సేవలను అందిస్తోంది.

## జూబ్లీహిల్స్ పీఎస్ వద్ద ఉత్కంఠ

జాయింట్ సీపీ విజయ్ కుమార్, డీసీపీ రితిరాజ్‌తో పాటు ఏసీపీ వెంకటగిరి, మరో ముగ్గురు అధికారుల మొత్తం ఆరుగురు అధికారుల సమక్షంలో విచారణ జరుగుతుంది.

**ఎన్ని విచారణలకు పిలిచినా నిన్ను విడిచిపెట్టను రేవంత్ రెడ్డి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీమంత్రి హరీశ్ రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. బిడ్డా నువ్వు ఎన్ని నోటీసులు పంపినా, ఎన్ని విచారణలకు పిలిచినా నిన్ను విడిచి పెట్టేది లేదు రేవంత్ రెడ్డి అని మాజీమంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. 'ఎన్నికల ముందు అటెన్షన్ డైవర్షన్ కోసం చిల్లర రాజకీయాలు చేస్తున్నావు. మాకు న్యాయ వ్యవస్థ మీద నమ్మకం ఉంది. సిట్ విచారణకు హాజరయ్యే ముందు తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. మేం తప్పు చేయలేదు. రాత్రి 9 గంటలకు నోటీసు ఇచ్చినా నేను సిద్దిపేట నుంచి వచ్చి హాజరవుతున్నా. ధైర్యంగా వెళ్తున్నాం అడిగిన వాటికి బాజాప్తా సమాధానం చెబుతాం'అని మాజీమంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

**నీ కుంభకోణాలు బయటపెడుతూనే ఉంటాం**

'ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆల్రెడీ సుప్రీం కోర్టు చెంపచెల్లు మనేలా సమాధానం చెప్పింది. నువ్వు ఎన్ని జిమ్మిక్కులు చేసినా నిన్ను వదిలి పెట్టం. నీ కుంభకోణాలు బయట పెడుతూనే ఉంటం. కేసీఆర్ నాయకత్వంలో రాటు దేలిన కార్యకర్తలం. ఉద్యమకారులం'అని మాజీమంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. 'ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కేసులు పెట్టినా వదిలి పెట్టం. ప్రజల కోసం, రాష్ట్రం కోసం మా పోరాటం జరుపుతూనే ఉంటాం. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసే దాకా వెంటపడుతూనే ఉంటం. మున్సిపల్ ఎన్నికల వేళ డ్రామాలు. రెండేళ్లలో నువ్వు ఈ కేసులో చేసింది ఏముంది. ఇంకా ఎన్ని రోజులు ఈ సీరియల్ నడుపుతావు'అని మాజీమంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు.

**నీ కుంభకోణాలు బయటపెడుతూనే ఉంటాం**

'ఇప్పటికే కాళేశ్వరం పేరుతో శ్వేతపత్రాలు అన్నవు, విచారణ అన్నవు, కమిషన్ అన్నవు. చిల్లర రాజకీయాలు బంద్ పెట్టు.'అని మాజీమంత్రి హరీశ్ రావు హితవు పలికారు. 'ప్రజలకు కావాల్సింది రైతు బంధు, పింఛన్, ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్ మెంట్, తులం బంగారం. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయి, నామీద కేసులు పెడితే, అటెన్షన్ డైవర్ట్ చేస్తే తప్పించుకోలేవు.'అని మాజీమంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. 'ఇంకా గట్టిగా నిలదీస్తం. మున్సిపల్ ఎన్నికల ఎజెండా నీ ఆరు గ్యారెంటీలు, నీ 420 హామీలు, రెండు లక్షల ఉద్యోగాలు. మున్సిపల్ ఎన్నికల్లో నైతికంగా దెబ్బ తీసే ప్రయత్నాలు సక్సెస్ కావు. నీ కేసులకు బిఆర్ఎస్ భయపడదు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో నీకు ప్రజలకు దిమ్మతిరిగే విధంగా జవాబు చెబుతారు చూస్కో రేవంత్ రెడ్డి.'అని మాజీమంత్రి హరీశ్ రావు హెచ్చరించారు.

## రైతులకు సర్కార్ గుడ్ న్యూస్

అధిగమించడంతో పాటు.. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పనులు పూర్తి చేసేందుకు వీలుగా రైతులకు భారీ సబ్సిడీలను అందిస్తోంది. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ మండల వ్యవసాయ శాఖ ద్వారా అర్హులైన రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయనున్నారు. ప్రస్తుత విడతలో ప్రభుత్వం ప్రధానంగా రోటోవేటర్లు, స్ప్రేయర్లపై సబ్సిడీని ప్రకటిస్తోంది. రైతులపై ఆర్థిక భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతో వీటిపై రాయితీలు కల్పిస్తున్నారు. రోటోవేటర్.. పొలం దున్నడానికి ఉపయోగపడే రోటోవేటర్ కొనుగోలుపై 50,000 రూపాయల వరకు సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోంది. దీనిపై దాదాపు 50 శాతం వరకు రాయితీ కల్పిస్తారు. పురుగుల మందుల పిచికారీ కోసం ఉపయోగించే ఆధునిక హోండా కంపెనీ స్ప్రేయర్లపై 10,000 రూపాయల రాయితీ లభిస్తుంది. ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలనుకునే రైతులు కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా సాగు భూమి కనీసం ఒక ఎకరం అంతకంటే ఎక్కువ కలిగి ఉండాలి. రోటోవేటర్ కోసం దరఖాస్తు చేసే రైతులకు సొంతంగా ట్రాక్టర్ ఉండాలి. ఆ ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రం తప్పనిసరిగా రైతు పేరు మీద లేదా భార్య/భర్త పేరు మీద ఉండాలి. కమర్షియల్ లేదా రవాణా విభాగంలో నమోదైన ట్రాక్టర్లకు ఈ రాయితీ వర్తించదు. ఆసక్తి గల రైతులు నిర్ణీత గడువులోగా పత్రాలను మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. పట్టాదారు భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (రోటోవేటర్ దరఖాస్తుదారులకు మాత్రమే), బ్యాంక్ ఖాతా వివరాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కొల్లాపూర్ మండల పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్ కోరారు. దరఖాస్తులు సమర్పించడానికి జనవరి 24వ తేదీని గడువుగా నిర్ణయించారు. కాబట్టి.. రైతులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా సాగు ఖర్చులు తగ్గి, దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ పేర్కొంటోంది. భవిష్యత్తులో మరిన్ని పరికరాలను కూడా ఈ రాయితీ జాబితాలో చేర్చే యోచనలో ప్రభుత్వం ఉంది.

# ఇస్రోకు ఏమైంది




ఇస్రో ఎంతో విలువైనదిగా భావించే పీఎస్ఎల్‌వీ రాకెట్ ఇప్పుడు వరుస వైఫల్యాలను ఎదుర్కొంది. ఇస్రో వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ విభాగమైన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) జనవరి 12న పీఎస్ఎల్‌వీసీ62 ద్వారా మొత్తం 16 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపే ప్రయోగాన్ని నిర్వహించింది. వీటిలో ఈఓఎస్ఎన్1 ఉపగ్రహం కూడా ఉంది. కానీ, రాకెట్ పనితీరులో ఒక లోపం తలెత్తిందని ఇస్రో తెలిపింది. రాకెట్ వెళ్లాల్సిన మార్గం నుంచి పక్కకు తప్పుకుందని వెల్లడించిన ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహిస్తామని చెప్పారు. కిందటేడాది మే నెలలో ఇస్రో ప్రయోగించిన పీఎస్ఎల్‌వీసీ61 ప్రాజెక్టు కూడా విఫలమైంది. దీంతో పీఎస్ఎల్‌వీ రాకెట్లకు ఇది వరుసగా రెండో వైఫల్యమని నిపుణులు భావిస్తున్నారు. ఇస్రో ఇప్పటివరకు పీఎస్ఎల్‌వీ రాకెట్లతో 63 మిషన్లు పూర్తి చేసింది. చంద్రయాన్1, మంగళ్‌యాన్ (మార్స్ ఆర్బిటర్ మిషన్), సూర్యుడిని పరిశోధించే ఆదిత్య ఎల్1 వంటి కీలక మిషన్లలో ఇస్రో పీఎస్ఎల్‌వీ రాకెట్లనే ఉపయోగించింది. 2017లో ఒకే మిషన్‌లో 104 ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపి ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్‌వీసీ61మిషన్ 2025 మే 18న విఫలమైంది. ఇస్రో చరిత్రలో దీన్ని అత్యంత అరుదైన వైఫల్యాల్లో ఒకటిగా పరిగణిస్తారు. దాదాపు 8 నెలల విరామం తర్వాత, ఇప్పుడు (జనవరి 12) పీఎస్ఎల్‌వీ రాకెట్ మరోసారి గమ్యాన్ని చేరుకోలేకపోయింది. కానీ, ఈ సమస్య ఇక్కడితోనే ముగియదని మొహాలీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ టి.వి. వెంకటేశ్వరన్ అన్నారు. కిందటేడాది మే నెలలో చేపట్టిన సీ61 ప్రయోగం ఎందుకు విఫలమైందో ఇప్పటికీ స్పష్టమైన కారణాలు తెలియరాలేదు 'మామూలుగా ఏ రాకెట్ ప్రయోగం జరిగినా, అది విజయవంతమైనా లేదా విఫలమైనా దాని పనితీరుపై లోతైన విశ్లేషణ జరుగుతుంది. గతంలో ఏదైనా ప్రాజెక్టు విఫలమైతే దానిపై ఇచ్చే 'ఫెయిల్యూర్ అసెస్‌మెంట్ రిపోర్ట్' చాలా పారదర్శకంగా ఉండేది. పీఎస్ఎల్‌వీసీ61 ప్రాజెక్టుకు సంబంధించిన ఫెయిల్యూర్ అసెస్‌మెంట్ రిపోర్టును ప్రధాన మంత్రి కార్యాలయానికి పంపారు. కానీ, ఇప్పటికీ దాన్ని బహిరంగంగా విడుదల చేయలేదు. ఆ ప్రయోగం ఎందుకు విఫలమైందో అసలు కారణాలు ఇప్పటికీ ప్రజలకు తెలియడం లేదుభారత అంతరిక్ష రంగ నియంత్రణ సంస్థ ఇన్‌స్పేస్ రాబోయే పదేళ్ల కోసం ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. 'ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో 2033 నాటికి భారత్ వాటాను 8 శాతానికి పెంచడం. తద్వారా భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను 44 బిలియన్ డాలర్లకు చేర్చడమే మా లక్ష్యం' అని తన భవిష్యత్ ప్రణాళికల్లో ఇన్ స్పేస్ పేర్కొంది. ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో 2023 నాటికి భారత్ వాటా 2 శాతంగా ఉందని, భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఇన్‌స్పేస్ వెల్లడించింది. ప్రభుత్వ మద్దతు బలంగా ఉండటం, సాంకేతిక అభివృద్ధి, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా ఈ లక్ష్యం సాధ్యమవుతుందని ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్) అభిప్రాయపడింది. 'అంతర్జాతీయ మార్కెట్‌ను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో ఇస్రో గర్వంగా భావించే పీఎస్ఎల్‌వీ రాకెట్ రెండుసార్లు విఫలం కావడం ఇస్రోకు ఆందోళన కలిగించే విషయం. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్‌లో పీఎస్ఎల్‌వీ రాకెట్ విశ్వసనీయత ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారుతుంది' అనే అభిప్రాయం బలపడుతోంది. పీఎస్ఎల్‌వీకి ఇప్పుడు

***గతంలో ఏదైనా ప్రాజెక్టు విఫలమైతే దానిపై ఇచ్చే 'ఫెయిల్యూర్ అసెస్‌మెంట్ రిపోర్ట్' చాలా పారదర్శకంగా ఉండేది. పీఎస్ఎల్‌వీ-సీ61 ప్రాజెక్టుకు సంబంధించిన ఫెయిల్యూర్ అసెస్‌మెంట్ రిపోర్టును ప్రధాన మంత్రి కార్యాలయానికి పంపారు. కానీ, ఇప్పటికీ దాన్ని బహిరంగంగా విడుదల చేయలేదు. ఆ ప్రయోగం ఎందుకు విఫలమైందో అసలు కారణాలు ఇప్పటికీ ప్రజలకు తెలియడం లేదుభారత అంతరిక్ష రంగ నియంత్రణ సంస్థ ఇన్-స్పేస్ రాబోయే పదేళ్ల కోసం ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. 'ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో 2033 నాటికి భారత్ వాటాను 8 శాతానికి పెంచడం. తద్వారా భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను 44 బిలియన్ డాలర్లకు చేర్చడమే మా లక్ష్యం' అని తన భవిష్యత్ ప్రణాళికల్లో ఇన్ -స్పేస్ పేర్కొంది. ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో 2023 నాటికి భారత్ వాటా 2 శాతంగా ఉందని, భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఇన్-స్పేస్ వెల్లడించింది. ప్రభుత్వ మద్దతు బలంగా ఉండటం, సాంకేతిక అభివృద్ధి, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా ఈ లక్ష్యం సాధ్యమవుతుందని ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్) అభిప్రాయపడింది. 'అంతర్జాతీయ మార్కెట్‌ను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో ఇస్రో గర్వంగా భావించే పీఎస్ఎల్‌వీ రాకెట్ రెండుసార్లు విఫలం కావడం ఇస్రోకు ఆందోళన కలిగించే విషయం. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్‌లో పీఎస్ఎల్‌వీ రాకెట్ విశ్వసనీయత ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారుతుంది' అనే అభిప్రాయం బలపడుతోంది. పీఎస్ఎల్‌వీకి ఇప్పుడు తగిలిన ఎదురుదెబ్బల నుంచి పాఠాలు నేర్చుకొని తర్వాతి ప్రయోగాలను మరింత పకడ్బందీగా నిర్వహిస్తామని వార్తా ఏజెన్సీ ఏఎన్ఐతో శాస్త్రవేత్త సువేందు పట్నాయక్ అన్నారు.***

తగిలిన ఎదురుదెబ్బల నుంచి పాఠాలు నేర్చుకొని తర్వాతి ప్రయోగాలను మరింత పకడ్బందీగా నిర్వహిస్తామని వార్తా ఏజెన్సీ ఏఎన్ఐతో శాస్త్రవేత్త సువేందు పట్నాయక్ అన్నారు.

'రైలు బోగీలు ఒకదానితోఒకటి ఎలా అనుసంధానమై ఉంటాయో, అలా పీఎస్ఎల్‌వీ కూడా 4 రాకెట్ల కలయిక. ప్రయోగించడానికి రాకెట్ సిద్ధంగా ఉన్నప్పుడు, కింద నుంచి పైకి వరుసగా పీఎస్1, పీఎస్2, పీఎస్3, పీఎస్4 అనే నాలుగు విభాగాలు అనుసంధానమై ఉంటాయి. ఇందులో పీఎస్1, పీఎస్3లలో ఘన ఇంధనం ఉంటుంది. మిగతా రెండింటిలో ద్రవరూప ఇంధనం నింపుతారు' అని ఆయన వివరించారు. 'పీఎస్1లో ఉండే ఘనరూప ఇంధన రాకెట్, భూమి నుంచి గురుత్వాకర్షణ శక్తికి వ్యతిరేకంగా పైకి లేవడానికి కావాల్సిన ప్రొపల్షన్‌ను అందిస్తుంది. ఈ దశలో నిశ్చల స్థితిలో ఉన్న రాకెట్ థ్రస్ట్‌ను అందుకొని పైకి కదులుతుంది. అయితే ఈ దశలో భూమి నుంచి కొన్ని కిలోమీటర్ల ఎత్తు వరకే రాకెట్ ఎగరగలదు' అని ఆయన వివరించారు. 'పీఎస్2లో ద్రవ ఇంధనం ఉంటుంది. రాకెట్ ఏ దిశలో వెళ్లాలనే అంశాన్ని ఇది నిర్ణయిస్తుంది. అలాగే, రాకెట్ ఏ కక్ష్యలోకి వెళ్లాలో కూడా ఈ దశలోనే ఖరారవుతుంది. దీని తర్వాత మూడో దశలో మళ్లీ ఘన ఇంధనాన్ని ఉపయోగించుకొని అంతరిక్షంలో రాకెట్ మరింత ఎత్తుకు వెళుతుంది. చివరిదైన నాలుగో దశలో ద్రవ ఇంధనం ఉంటుంది. ఇది ఉపగ్రహాలను వాటి నిర్దేశిత కక్ష్యలో కచ్చితంగా ప్రవేశపెట్టేలా చేస్తుంది' అని వెంకటేశ్వరన్ తెలిపారు. పీఎస్ఎల్‌వీసీ62 ప్రాజెక్టులో రాకెట్ మూడో దశ వరకు అనుకున్న విధంగానే ముందుకు సాగిందని వెంకటేశ్వరన్ చెప్పారు. ఈ దశకు చేరుకున్నాక ఒక పెద్ద సమస్య ఎదురైనట్లు తెలిపారు. ఆవిరి పీడనం తగినంత లేకపోవడమే ఈ సమస్య రావడానికి కారణమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారని పేర్కొన్న వెంకటేశ్వరన్, దీని వెనుక ఉన్న శాస్త్రీయ కారణాన్ని సులభంగా వివరించే ప్రయత్నం చేశారు. 'గాలితో నిండిన బెలూన్ మూతిని తెరిస్తే అది వ్యతిరేక దిశలో వేగంగా వెళ్తుంది. కానీ, బెలూన్ మూతినివెడల్పుగా తెరిస్తే, గాలి వేగంగా బయటకు వెళ్లిపోయి బెలూన్ వేగం మారొచ్చు. రాకెట్ విషయంలో కూడా ఇలాగే జరిగింది. రాకెట్ నడుస్తున్నప్పుడు, దాని పొగ బయటకు వచ్చే ముక్కు భాగం (నాజిల్) వద్ద అనుకున్న స్థాయిలో ఒత్తిడి (ప్రెజర్) ఏర్పడలేదు' అని ఆయన వివరించారు. అయితే నాజిల్ వద్ద ఈ పీడనం సరిగ్గా ఏర్పడకపోవడానికి కారణం ఏమిటనేదే ఇక్కడ అసలు సమస్య. 'నాజిల్ విరిగి ఉండొచ్చు. లేదా పీఎస్3 ఇంధనంలో సమస్య ఉండొచ్చు. అంటే రాకెట్‌లో ఘన ఇంధనాన్ని నింపేటప్పుడు సరైన నిష్పత్తిలో అది లేకపోవచ్చు. అసలైన కారణం ఏమిటనేది ఇస్రో ఇంకా ప్రకటించలేదు' అని వెంకటేశ్వరన్ చెప్పారు. "అయితే, 2025 మే నెలలో విఫలమైన సీ61 ప్రాజెక్టులో కూడా సరిగ్గా ఇదే మూడో దశలో ఇటువంటి సమస్యే రావడం ఆందోళనకరమని" ఆయన అన్నారు. "దీనికి సంబంధించిన నివేదికను బహిరంగంగా విడుదల చేయలేదని" కూడా ఆయన తెలిపారు. 'ఒక రాకెట్ ప్రయోగం తర్వాత దానికి సంబంధించిన పూర్తి నివేదిక తయారు చేస్తారు. ఈ నివేదిక ద్వారానే ఇస్రోకు విడిభాగాలు అందించిన వారు నాణ్యమైనవి ఇచ్చారా? ఇస్రోలో తగినంతగా పరీక్షలు చేయకుండానే పంపించారా? ఎవరిది తప్పు? అసలు తప్పు ఎక్కడ జరిగింది? అనేది తెలుసుకోవడం సాధ్యమవుతుంది.

## లక్ష కోట్ల పెట్టుబడులు

నాయుడు నేతృత్వంలోని బృందం ఈ పర్యటనలోనూ అదే దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీలో మరో భారీ పెట్టుబడికి ఆర్ఎంజడ్(RMZ) సంస్థ ముందుకు వచ్చింది. ఈ రోజు దావోస్‌లో ఆర్ఎంజడ్ చైర్మన్ మనోజ్ మెండాతో మంత్రి లోకేశ్ జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో లక్ష ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆర్ఎంజడ్ సంస్థ ముందుకు వచ్చింది.

**విశాఖలో ఆర్ఎంజెడ్ కంపెనీ పెట్టుబడులు**

ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షించడం, విశాఖనగరంలో జీసీసీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్ 1 ఐటీ పార్క్‌లో సుమారు 50 ఎకరాలలో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో GCC పార్క్‌ను అభివృద్ధి చేయడానికి RMZ గ్రూప్ అంగీకరించింది. దావోస్‌లో జరిగిన 2026 వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఆర్ఎంజడ్ చైర్మన్ మనోజ్ మెండా ఈ వ్యూహాత్మక పెట్టుబడి భాగస్వామ్యాన్ని ప్రకటించారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున మిక్స్‌డ్ యూజ్, డిజిటల్, పారిశ్రామిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది. రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, లాజిస్టిక్స్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తూనే, విశాఖపట్నాన్ని నెక్స్ జెన్ మిక్స్‌డ్ యూజ్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా మార్చాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఆర్ఎంజడ్ ఈ పెట్టుబడులు పెట్టనుంది.

**టేకులోడు వద్ద ఆర్ఎంజెడ్ గ్రూప్ భారీ పెట్టుబడులు**

విశాఖపట్నం ప్రాంతంలో దశలవారీగా 1 గిగావాట్ వరకు లక్ష్య సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కూడా ఆర్ఎంజడ్ గ్రూప్ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. దీనికి విశాఖపట్నం ప్రాంతంలో సుమారు 500 నుండి 700 ఎకరాల భూమి అవసరం. ఈ ప్రాజెక్ట్ నెక్స్ జెన్ డిజిటల్, ఏఐ వర్క్ లోడ్‌కు మద్దతు ఇస్తుంది. స్థిరత్వం, గ్రీన్ పవర్ ఇంటిగ్రేషన్‌కు ప్రాధాన్యత ఇస్తుంది. ఇదిలావుండగా రాయలసీమలో టేకులోడు వద్ద RMZ గ్రూప్ సుమారు 1,000 ఎకరాలలో పారిశ్రామిక, లాజిస్టిక్స్ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించింది. ఈ ప్రాంతంలో పారిశ్రామిక తయారీ, గిడ్డంగులు, లాజిస్టిక్స్ కార్యకలాపాలను అభివృద్ధి చేస్తుంది. ఈ ప్రాజెక్టులన్నింటిపై కలిపి రాబోయే ఐదేళ్లలో ఆర్ఎంజడ్ సంస్థ సుమారు 10 బిలియన్ డాలర్ల పెట్టుబడిని పెట్టనుంది. దీని ద్వారా ఐటీ, డేటా సెంటర్లు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ రంగాలలో సుమారు లక్ష మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంది. సింగిల్ విండో విధానం ద్వారా కాలపరిమితులతో కూడిన అనుమతులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఏపీ ప్రభుత్వం తమ కమిట్ మెంట్ ను మరోసారి స్పష్టంచేసింది. ఏపీ ప్రభుత్వం అనుసరిసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి.

## నేను కార్యకర్తను

అది జరగడం ఖాయం. ఈ కీలకమైన కాలం ప్రారంభంలో మన నితిన్ నబిన్ జీ బీజేపీ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తారు. నేటి యువత భాషలో చెప్పాలంటే... నితిన్ జీ స్వయంగా ఒక విధంగా మిలీనియల్. ఆయన భారతదేశంలో ప్రధాన ఆర్థిక, సామాజిక, సాంకేతిక పరివర్తనలను చూసిన తరానికి చెందినవారు'' అని మోదీ పేర్కొన్నారు. ''ఆయన చిన్నతనంలో రేడియో నుంచి సమాచారాన్ని పొందిన తరానికి చెందిన వారు... ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యాక్టివ్ యూజర్‌గా ఉన్నారు. నితిన్ జీలో యువశక్తి, సంస్థాగత పనిలో విస్తృతమైన అనుభవం రెండూ ఉన్నాయి. ఇది మన పార్టీలోని ప్రతి కార్యకర్తకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది...''అని ప్రధాని మోదీ అన్నారు. బీజేపీ అధ్యక్షుడి బాధ్యత కేవలం పార్టీకే పరిమితం కాదని.. ఎన్డీఏ కూటమిలో సమన్వయం సాధించడం కూడా ఆయన బాధ్యతేనని ప్రధాని మోదీ అన్నారు. ''బీజేపీ ఒక సంస్కృతి. బీజేపీ ఒక కుటుంబం. ఇక్కడ మనకు సభ్యత్వానికి మించిన సంబంధాలు ఉన్నాయి. బీజేపీ అనేది పదవి ద్వారా కాకుండా ప్రక్రియ ద్వారా నడిచే ఒక సంప్రదాయం. మా అధ్యక్షులు మారవచ్చు, కానీ మా ఆదర్శాలు మారవు. నాయకత్వం మారవచ్చు, కానీ దిశ మాత్రం అదే ఉంటుంది. బీజేపీ స్ఫూర్తి జాతీయమైనది... ఎందుకంటే మన అనుబంధం స్థానికమైనది. మన మూలాలు నేలలో లోతుగా పాతుకుపోయాయి. అందుకే బీజేపీ ప్రాంతీయ ఆకాంక్షలకు ఒక వేదికను అందిస్తుంది. వాటిని జాతీయ ఆశయాలకు పునాదిగా మారుస్తుంది... అందుకే ఈ రోజు దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలు బీజేపీతో ఉన్నారు. అలాగే బీజేపీలో చేరుతున్నారు. అంతేకాకుండా, తమ రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించాలనుకునే ఎవరికైనా బీజేపీ ఉత్తమమైన ఎంపికగా కనిపిస్తుంది'' అని పార్టీ శ్రేణులను ఉద్దేశించి మోదీ పేర్కొన్నారు. సాధారణంగా...మిలీనియల్ అంటే 1981 నుంచి 1996 మధ్య జన్మించిన వ్యక్తి. నితిన్ నబీన్ 1980లో జన్మించినందున... ఆ జాబితాకు సరిహద్దుల్లో ఉన్నప్పటికీ ఆయనను మోదీ మిలీనియల్ అని పేర్కొన్నారు. ఇక, 1980లో జన్మించిన నితిన్ నబీన్... అదే ఏడాది ఏర్పాటైన బీజేపీకి ప్రస్తుతం అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం గమనార్హం.

## ఒక్కో జాబ్ రూ.1 కోటి లంచం

ఈ వ్యవహారంలో మంత్రి కెఎన్ నెహ్రూ ప్రమేయం ఉన్నట్లు పేర్కొంటూ ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, అవినీతి నిరోధక శాఖకు ఈడీ లేఖ రాసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు కీలకమైన వాట్సాప్ చాట్లు, ఫోటోలు, పత్రాలను సేకరించారు. దాదాపు 340 మంది అధికారుల బదిలీలు, పోస్టింగ్‌ల కోసం ఒక్కొక్కరి దగ్గరి నుంచి రూ.7 లక్షల నుంచి రూ.1 కోటి వరకు లంచాలు వసూలు చేసినట్లు ఈ ఆధారాలు చెబుతున్నాయి. ఇది కేవలం కొంత కాలానికి సంబంధించిన సమాచారం మాత్రమేనని.. అసలు కుంభకోణం ఇంకా పెద్దదే ఉంటుందని ఈడీ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.


**లంచం సొమ్ము ఎక్కడికి వెళ్లింది?**

వసూలు చేసిన రూ.365.87 కోట్ల సొమ్మును రియల్ ఎస్టేట్ వ్యాపారం, విదేశీ ఆస్తులు, బంగారం, విలాసవంతమైన ఖర్చుల కోసం మళ్లించినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. గతేడాది అక్టోబర్, డిసెంబర్ నెలల్లో కూడా తమిళనాడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై శాఖ టెండర్లు, రిక్రూట్‌మెంట్ల అక్రమాలపై ఈడీ.. ఆ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాసింది. అందులో సుమారు రూ.1,020 కోట్ల టెండర్ల అవినీతి జరిగినట్లు పేర్కొంది. ప్రస్తుతం లభించిన తాజా సమాచారంతో ఈడీ రంగంలోకి దిగడం.. తమిళనాడు ప్రభుత్వంలో కలకలం రేపుతోంది. మరికొన్ని రోజుల్లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఇప్పుడు ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో.. రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా రాజకీయ కక్ష సాధింపు జరుగుతోందని అధికార డీఎంకే పార్టీ వర్గాలు ఆరోపిస్తుండగా.. ఆధారాలతో సహా దొరికిన నిందితులపై చర్యలు తీసుకోవాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- ఆలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ గోదావరి జలాలు అందిస్తాం
- తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 20:**



కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశ్యంతో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నామని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో కలిసి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. యాదగిరిగుట్ట మండల పరిధిలోని సైదాపురం గ్రామంలో రెండు అంగన్ వాడీ భవనాలు ప్రారంభించి, విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మి నరసింహ పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బాస్కర్ రావుతో కలిసి మంత్రి కోమటి వెంకట్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.98,23,458 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. అనంతరం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే మహిళం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామన్నారు.

ఉచిత బస్సుకు రూ.10వేల కోట్లు మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని తెలంగాణ రాష్ట్రంలోని 265 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం చేసినట్లు అందుకు గాను ప్రభుత్వం 10వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ధనిక కుటుంబ సభ్యులు ఏ బియ్యం అయితే తింటున్నారో అవే సన్న బియ్యం ప్రతి పేద ప్రజలు కడుపు నిండా అన్నం తినాలనే లక్ష్యంతో మనిషికి ఆరు కిలోల చోప్పున సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో అర్హులైన 16,152 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు చెప్పారు.



200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం పెట్రోల్ బంకులు కూడా మహిళల పేరున ఇస్తున్నామన్నారు. ప్రతి పేద వారు సొంత ఇంట్లో ఉండాలనే గొప్ప లక్ష్యంతో ప్రతి పేద వారికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది.ఇళ్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

**100కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ**

యాదగిరిగుట్ట దేవస్థానంతో పాటు పట్టణ కూడా అభివృద్ధి చేయడం జరుగుతుంది. అందుకోసం 100కోట్లతో యాదగిరిగుట్టలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలో చేపట్టం జరుగుతుందన్నారు. కొత్తగా స్వయం సహాయక సంఘూలు ఏర్పాటు చేయాలని కోరారు. యాదగిరిగుట్టలో 210కోట్ల వ్యయంతో చేపట్టిన పైప్ లైన్ పనులు త్వరలో పూర్తి కావోస్తున్నందున ప్రతి ఇంటికి గొదావరి జలాలు అందుతాయన్నారు. గంధమల్ల రిజర్వాయర్ ప్రాజెక్ట్ పూర్తి అయితే పరిసర ప్రాంతాలకు,రైతులకు లక్ష ఎకరాలకు సాగు నీరు అందిచడం జరుగుతుందన్నారు.

**మహిళల అభ్యున్నతే సర్కార్ లక్ష్యం : బీర్ల అయిలయ్య**

ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజాపాలన ప్రభుత్వ ఉద్దేశమని,అందులో భాగంగానే వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఆడ బిడ్డకు పుట్టింటి సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని, 18 సంవత్సరాల నుండి 100 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఐన్యాల చైతన్య,యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిఏ మెంబర్ ఆకుల నర్సింహ, సైదాపురం గ్రామ సర్పంచ్ కన్నాయి రోజాదర్శన్, ఉప సర్పంచ్ దుంబాల వెంకట్ రెడ్డి, వార్డ్ సభ్యులు జీవన, ప్రభాకర్, అండాలు, సిద్ధేశ్వర్, శ్రీధర్, కాంగ్రెస్ నేతలు జనగాం ఉపేందర్ రెడ్డి, బీర్ల శంకర్, మంగ సత్యనారాయణ, ఈసరపు యాదగిరి, భరత్ గౌడ్,చీర శ్రీశైలం, హేమెందర్, మల్లేష్, మధుకర్, రాంచందర్, శ్రీధర్, శిఖ ఉపేందర్, బిక్షపతి కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీవారి సేవలో మంత్రి..**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన వారికి అధికారులు,అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ధర్మకర్త చైర్మన్ నర్సింహ్మమూర్తి స్వామివారి లడ్డు ప్రసాదం, జ్ఞాపికను అందజేశారు.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు

- యాదాద్రి భువనగిరి జిల్లా విద్యా శాఖ అధికారి కె.సత్యనారాయణ

**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 20:**



విద్యార్థులు బాగా చదువుకోవాలని, చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కె.సత్యనారాయణ సూచించారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని చిన్నకందుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి దిశానిర్దేశం చేశారు. చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని, ఉన్నత లక్ష్యాలకు చేరుకునేలా విద్యార్థులు ప్రతి క్షణం నష్టపడాలని సూచించారు. అనంతరం పాఠశాలలో దాదాపు 27 సంవత్సరాల నుంచి ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న మల్లయ్యను ఆయన అభినందించారు. ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను, పాఠశాలల్లోని విద్యార్థులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు కే.రామచంద్రయ్య, ఉపాధ్యాయులు జానకి, దయాకర్ రెడ్డి, సైదులు, రమేష్, సతీష్, అనిత, హాసనోద్దీన్, వెంకటరమణ, కేశనాగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ బన్సీలాల్, ఏంఆర్ఓ నాగయ్యాను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పాలకవర్గం

**జయభేరి, షాద్ నగర్, జనవరి 20 :**





రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి హరి శంకర్ ,గ్రామ సర్పంచ్ నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్, కిరణ్ గౌడ్, వార్డు సభ్యులు, స్వామి, బౌరయ్య, వి.కుమార్ గ్రామ యువకులు; ఏ.నరసింహ, కే.శేఖర్ వి.నర్సింలు తదితరులు నూతనంగా ఎన్నికైనందుకు మంగళవారం మర్యాదపూర్వకంగా ఎంపీడీవోను కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎంపీడీఓ,ఏంఆర్ఓ మాట్లాడుతూ.... ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో నెరవేర్చు వరకు నూతన పాలకమండలి పనిచేయాలని అన్నారు. గ్రామంలోని ప్రజల సమస్యల కొరకు నిరంతరం అందరూ అందుబాటులో ఉండి పదవి ముగిసే వరకు మంచి పేరు ప్రతిష్టలు పొందాలని వారికి సూచించారు.



# హరీష్ రావుపై కాంగ్రెస్ పెట్టే అక్రమ కేసులకు భయపడేది లేదు..!

- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, జనవరి 20 :**

కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకు వారి వైఫల్యాలను బయటపెడుతున్నందుకు హరీష్ రావు పై కక్షకట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హరీష్ రావు ని ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విచారణకు రావాలని పోలీసుల చేత నోటీసులు జారీ చేయడం అభ్యంతరకరమని,దేశ అత్యున్నత న్యాయస్థానం క్లీన్ చిట్ ఇస్తూ తీర్పు ఇచ్చిందని అది మరిచిపోయి మళ్ళీ పోలీసుల చేత నోటీసులు ఇచ్చి విచారణకు హాజరు కావాలనడం మూర్ఖత్వమని,కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టె అక్రమ కేసులకు బీఆర్ఎస్ భయపడదని ప్రభుత్వాని హెచ్చరించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.

# టవేరా కారు బోల్తా.. పలువురికి గాయాలు

**జయభేరి, జగిత్యాల :**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బ్రేక్ ఫెయిల్ కావడంతో టవేరా కారు అదుపు తప్పి కల్వర్ట్ వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న 14 మందికి గాయాలు కాగా, అందులో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి, మిగిలిన వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు హైదరాబాద్ కు చెందినవారు వేములవాడ దర్శనం అనంతరం కొండగట్టు దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.




# కిష్టాపూర్ లో పర్యటించిన డిప్యూటీ కమిషనర్ సుధాంశ్

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ సర్కిల్ కిష్టాపూర్ డివిజన్ లో మంగళవారం మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధాంశ్ సర్కిల్ అధికారులతో కలిసి పర్యటించారు. కిష్టాపూర్ లో నెలకొన్న పలు సమస్యలను స్థానిక నాయకులు కాలనీవాసులు డిప్యూటీ కమిషనర్ సుధాంశ్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించాలని సర్కిల్ అధికారులను డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు. కిష్టాపూర్ లో పర్యటించి సమస్యల పరిష్కారం కు కృషి చేస్తున్న డిప్యూటీ కమిషనర్ సుదాంశ్ కు స్థానిక నాయకులు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డెం గారి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ సినియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, పూడూర్ సొసైటీ డైరెక్టర్ వేముల సత్యనారాయణ రెడ్డి, యాదగిరి, పరుశురాం, అర్చనా కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి ఉపాధ్యక్షులు బుచ్చి రాములు కాలనీవాసులు కమలాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గంగయ్య, హనుమంత రెడ్డి, రంజిత్ రెడ్డి, మేడ్చల్ సర్కిల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 20 :**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మిరి శెట్టి నరసింహులు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో మండలంలోని ములకలపల్లి, సంగ్యతండా, రాంపూర్ తండా, బాబుల నాయక్ తండ, పెద్దతండ, రుస్తాపురం, ధర్మారం, రామోజీ నాయక్ తండ, గొల్లగూడెం, పల్లె పహాడ్, మోతీరామ్ తండా గ్రామాల్లో టిఆర్పి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాంగల కిష్టయ్య, మోత్కుపల్లి రఘు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం



**జయభేరి, దేవరకొండ :**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఆలయ కమిటీ వారు వైభవంగా నిర్వహించినారు. ఉదయం వాసవి మాతకు అభిషేకం 102 మహిళలచే లలిత సహస్రనామ కుంకుమార్చన అగ్నిగుండ ప్రవేశం వాసవి మాత హోమం అమ్మవారి మాడ వీధులలో స్వర్ణ రథం ఊరేగింపు వాసవి మహిళల కోలాటాలు వైభవంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానగంటి మల్లయ్య, కోశాధికారి కొత్త సుబ్బారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు ఆతుకూరు ఆంజనేయులు, కార్యదర్శి బెల్దే రవీందర్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పందిరి జ్యోతి, కార్యదర్శి, బెజవాడ మల్లేశ్వరి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా పూజలు




**జయభేరి, కొండమల్లేపల్లి :**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా కొండమల్లేపల్లి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ మండల అధ్యక్షులు నేలంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దయ, కృప, కరుణ మండల ప్రజలపై ఉండాలని అన్నారు. సాగర్ రోడ్డు లోని ధోనియాల గ్రామ పరిధిలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మిరియాల నరేష్, దాచేపల్లి నరేందర్, కర్నాటి శ్రీనివాస్, గోవిందు కొండయ్య, బండారు రాము, మిరియాల శ్రీనివాస్, రాచమల్ల నరసింహ, బోరుగు హరిప్రసాద్, వాసా తిరుపతయ్య, వడియాల రామయ్య, దాచేపల్లి వెంకటేశ్వర్లు, భారతమ్మ,నీరజ, రత్నకుమారి,స్వాతి, ధనలక్ష్మి, జ్యోతి, శోభారాణి,పద్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావు బోనంగిలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం

జయభేరి, పరవాడ:

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా మంగళవారం పరవాడ మండలం పి.బోనంగిలో లంకెలపాలెం పశువైద్యులు డా.అనూష ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ పశు ఆరోగ్య శిబిరాన్ని పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి ప్రారంభించి అధ్యక్షత వహించారు. రైతులు, పశుపోషకులు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్వహిస్తున్న ఈ శిబిరాలలో పశువులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు పశువులు అకాల మరణంతో జరిగే ఆర్థిక నష్టాన్ని నివారించేందుకు అత్యధిక సబ్సిడీతో పశు బీమా పథకాన్ని ఒకేసారి అమలు చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది అని డా.కీర్తి పశు పోషకులకు ఈ పథకం గురించి సంపూర్ణంగా వివరించారు.ఈనెల 19వ తేదీ నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి తద్వారా పశువులకు ఉచిత వైద్యసేవలు అందించ నున్నారు. పశువులకు అనగా లేగదూడలకు,గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు ఇవ్వడంతో పాటు జ్వరము,జీర్ణ సమస్యలు,ఇతర ఆరోగ్య సమస్యలకుఈ శిబిరాలలో చికిత్సలు చేస్తారని పాడిరైతులకు చెప్పారు.ఈ పథకం కింద బీమా ప్రీమియంపై 85 శాతం వరకూ ప్రభుత్వం రాయితీ ఇస్తుందని,రైతులు కేవలం 15 శాతం చెల్లిస్తే సరిపోతుంది. పశువు మరణించిన వెంటనే అవసరమైన ధ్రువీకరణ పూర్తయిన తరువాత



బీమా పరిహారం నేరుగా రైతు బ్యాంకు ఖాతాలోకి జమ అవుతుంది అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరవాడ పశుసంవర్ధకశాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి కోరారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో 22 పశువులకు పాటు 12 పాడి పశువులకు చూడి నిర్ధారణ తనిఖీలు ,గర్భకోశ వ్యాధులకు వైద్యం మరియు 46 లేగదూడలకు గొర్రెలు,మేకలు మరియు పశువులకు నట్టల నివారణ మందులు అందించడం జరిగిందని అని అన్నారు.ఈ శిబిరంలో సుమారు 135 పాడి పశువులకు వైద్య సేవలు అందించారు. పశువులు సకాలంలో ఎదకు రావడానికి మందులు,ఖనిజ మిశ్రమం ప్యాకెట్లు పాడి రైతులకు అందజేసారు.ఈ శిబిరాలలో వాడ చీపురుపల్లి పశువైద్యులు డా.పోతిరెడ్డి సురేష్‌కుమార్, లంకెలపాలెం పశువైద్యులు డా.మట్టా అనూష వైద్య పరీక్షలు నిర్వహించారు.ఇలాంటి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,నాయకులు, లంకెలపాలెం సిబ్బంది కల్యాణి 1962 పశు సంచార వాహనం (అంబులెన్స్) సిబ్బంది డా. ఖైరున్నీసా,నందిని,దివ్య కిరణ్,పశు సంవర్ధక శాఖ సహాయకులు భాస్కర్,లక్ష్మణ్, గోపాలమిత్ర చిరంజీవి ఈ పశువైద్య శిబిరంలో పాల్గొన్నారు.




## ఏపీ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు

జయభేరి, పరవాడ:

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2026 సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు నిర్వహించబడనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ తెలియజేసింది.ఈ ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు జనవరి 24వ తేదీ నుంచి సంబంధిత కళాశాలలలో అందుబాటులో ఉంటాయని అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సౌలభ్యం కోసం మనమిత్ర వాట్సాప్ సేవను ప్రవేశపెట్టిందని విద్యార్థులు 9552300009 నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపడం ద్వారా హాల్ టికెట్‌ను పొందవచ్చని ఈ సేవను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మద్దిలి వినోద్ బాబు కోరారు.ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలపై ఏవైనా సందేహాలు ఉంటే విద్యార్థులు జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 8309918638 ను సంప్రదించాలని తెలిపారు.విద్యార్థులకు అవసరమైన అన్ని సమాచారాన్ని అందించేందుకు కంట్రోల్ రూమ్ నిరంతరం పనిచేస్తుందని డీఐఈఓ మద్దిలి వినోద్ బాబు పేర్కొన్నారు.

## గుండాలమ్మ తీర్థ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



జయభేరి, పరవాడ:

మండల కేంద్రమైన పరవాడలో గురువారం రెడ్డి వారి గుండాలమ్మ తీర్థ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ పెద్దలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తీర్థం మహోత్సవం సందర్భంగా గుండాలమ్మ ఆలయం వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమారాధన జరుగుతుందని సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట నృత్యాలు, తాడి పెద్ద గరిడీలు, చిటికెల భజనలతో తీర్థం ఘనంగా నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, ప్రజలు, భక్తులు తీర్థ మహెూత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు కోరారు.

## యాదవ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

- షాద్ నగర్ బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వై అంజయ్య యాదవ్ నేతృవంలో




జయభేరి, షాద్ నగర్, జనవరి 20 :

అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు చీపిరి రవి నేతృత్వంలో యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి సంఘానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సంఘం ఐక్యతతో ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మన్నె నారాయణ, మాజీ జెడ్పిటిసి ఆకుల శ్రీశైలం, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ ఎంపీటీసి యాదవచారి, కే.శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ యాదవ్, మన్నె నారాయణ యాదవ్, పరంధాములు యాదవ్, వై. పాపయ్య యాదవ్, చింతగొండపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్, నడికుడి అశోక్ యాదవ్, సాయి యాదవ్, నరసింహులు యాదవ్‌తో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు యాదవ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన వడ్త్యా రమేష్ నాయక్



జయభేరి, పిఏ పల్లి :

పీఏ పల్లి మండలం బాలాజీ నగర్ తండ లో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా కబడ్డీ టోర్నమెంట్ BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్యా రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుడి పల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి బాలాజీ నగర్ తండ సర్పంచ్ మెగావత్ హరి కిషన్ , బాలు కోటేష్ ఆర్గనైజర్స్ గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.




## అనుమతి లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే చర్యలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :

జిల్లాలో అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.

ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో అనుమతులు లేకుండా ఎలాంటి ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లు నిర్వహించరాదని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆసుపత్రుల వద్ద తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు వ్రాసే చీటీలో కాంపోజిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యేలా రాయాలన్నారు. వైద్య సేవల రుసుము తెలిసేలా చార్జీల పట్టిక ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్ డీఎంహెచ్ఓ డా మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా శ్రీదేవి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కిరణ్, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలు యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయి.

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయభేరి, జయశంకర్ భూపాలపల్లి:

సీఎం కప్ పోటీలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని, శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని జయశంకర్ సార్ విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం టార్చ్ ను వెలిగించి, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... ఒలింపిక్స్ లో దేశం నుంచి ఎక్కువ సంఖ్యలో పతకాలు సాధించాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. సీఎం కప్ పేరిట రాష్ట్రంలోని గ్రామ స్థాయి నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా ప్రోత్సాహం అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. వివిధ క్రీడా విభాగాల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుంచి షెడ్యూల్ ప్రకారం పోటీలు నిర్వహిస్తుందని వివరించారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు, శిక్షణ అందిస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తుందని, యువత, విద్యార్థులకు ఉత్తమ శిక్షణ, ఉపాధి కల్పించే అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# బొగ్గు లారీలను నిలుపుదల చేయాలి

- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి డిమాండ్

జయభేరి, పరవాడ:



పరవాడ మండల పరిషత్ కార్యాలయ జంక్షన్ లో హిందూజా బొగ్గు లారీలను ఈ మార్గం మీదగా నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ హిందూజా బొగ్గు లారీలు ఈ మార్గం మీదగా ప్రయాణించడం వలన తీవ్రమైన బొగ్గు ఈ రోడ్లపై పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లారీలు నిండు ధూళి రోడ్లపై వేసుకుంటూ లారీలు వెళుతున్నాయని దీనివలన పరవాడ ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్, సినిమా హాల్ జంక్షన్, సబ్ స్టేషన్, లంకెలపాలెం గ్రామం పూర్తిగా ధూళితో కపివేయపడుతుందని ఈ గ్రామాల్లో ప్రజలు ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని గని శెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అధిక లోడుతో ప్రయాణిస్తున్న లారీలపై ఆర్టీవో అధికారులు దాడులు చేసికేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మార్గంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని రోడ్లు పూర్తిగా పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి అన్నారు. హిందూజా కి రైల్వే ద్వారా బొగ్గు తరలించుకోవాలని డిమాండ్ చేశారు. మహారత్న పరిశ్రమగా ఉన్న ఎన్టిపిసి ప్రజల్ని రకంగా కాలుష్యానికి నెట్టు వేయడం అన్యాయం అన్నారు. వెంటనే బొగ్గు ధూళి లారీలపై చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, సత్యనారాయణ, అప్పల నరసమ్మ, చిన్న, ఫాతిమా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజా ప్రతినిధులు ఒకే తాటిపై నడిచి మండలాన్ని అభివృద్ధి చెయ్యండి

- పరవాడ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పంచకర్ల

జయభేరి, పరవాడ:




పరవాడ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ అధికారి రమేష్‌నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశ కార్యక్రమాలలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరవాడ మండలంలో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై, సమస్యలపై ఏమైనా ఉంటే ఆయా పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు ద్వారా ఎంపీడీవోకి వినతి పత్రాలు అందజేయవచ్చని తెలిపారు. తద్వారా అందిన ఈ పిటీషన్లను సంబంధిత అధికారులకు పంపించి ఎస్టిమేషన్లు వేయించి, త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే అన్ని శాఖల నుంచి నిధులు సమకూర్చుకొని, మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజాప్రతినిధులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. మండల అధికారులు మండల ప్రజా ప్రతినిధులు ఒకే తాటిపై నడిచి మండలాన్ని అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా కోరారు .ఈ కార్యక్రమంలో పరవాడ మండల ఎంపీపీ పయిల వెంకట పద్మాలక్ష్మి శ్రీనివాస్, జడ్పీటీసీ పి ఎస్ రాజు,వైస్ ఎంపీపీలు బుస అప్పలరాజు ,బంధం నాగేశ్వరావు, ఎంపీడీవో, ఎమ్మార్వో, మండల ఎంపీటీసీలు, సర్పంచులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సాన్విక పెరాల జ్ఞాపకార్థం గ్రామానికి జీవం పోసిన సేవా హృదయం

జయభేరి, రేగొండ :



మన గ్రామ అవసరాలను గమనిస్తూ, మాటల కన్నా పనికి ఎక్కువ విలువ ఇచ్చే వ్యక్తి పెరాల రవీందర్ రావు తమ ప్రియమైన కూతురు పేరాల సాన్విక జ్ఞాపకార్థంగా పేరాల రవీందర్ రావు మోటరు కొనివ్వడం జరిగింది. మన గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు సర్పంచ్ మూలగుండ్ల లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బత్తుల శ్రీధర్ యాదవ్, మన గ్రామ యూత్ పిల్లల సమక్షంలో బోరు మోటరు దించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి గ్రామ పెద్దలకు, యూత్ పిల్లలకు, వార్డు సభ్యులకు ధన్యవాదాలు. రవీందర్ రావు సేవ నిజంగా అభినందనీయం గ్రామ అవసరాలను గమనించి నిరంతరం పనిచేస్తున్న రవీందర్ రావు పేరు చిరస్థాయిగా ఉండి, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో మన గ్రామానికి చేకూర్చాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాం.

ఇది కేవలం ఒక మోటర్ మాత్రమే కాదు.. ఇది ప్రతి కుటుంబానికి భరోసా.. సేవా మనసుకు నిలువెత్తు నిదర్శనం. నిజమైన సేవ అంటే ప్రచారం కాదు.. ప్రతిఫలం కాదు.. గ్రామానికి అవసరమైన సమయంలో చేయూత ఇవ్వడం. ఇలాంటి గొప్ప సేవా భావంతో మన గ్రామ ప్రజల గుండెల్లో రవీందర్ రావు ఎప్పటికీ గుర్తుండిపోయే పేరు.

పేరాల రవీందర్రావు నీ సేవ భవిష్యత్తు తరాలకు కూడా ఉపయోగపడుతుంది. మీ స్ఫూర్తి అందరికీ నిదర్శనం. నీ పేరు చిరకాలం నిలిచిపోతుంది. సాన్విక పెరాల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. రవీందర్ రావుకి గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు.

# విద్యుత్ వినియోగదారుల సదస్సు



జయభేరి, సైదాపూర్ :

సైదాపూర్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించే 33/11 కె.వి. సబ్ స్టేషన్ విద్యుత్ సంస్థ అందించవలసిన సేవలు ప్రతి ఒక్క దానికి నిర్ణీత కాల పరిమితిని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండల వారి యొక్క నియమావళి (రెగ్యులేషను) 05/2016 లో పొందా పరిచిన అమలు చేయవలసినదిగా ఆదేశించినారు. సంస్థ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి అవాలభించిన సందర్భంలతో వినియోగదారులు తమ సమస్యలను పోరం దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించు కొనగలరు. ఈ విద్యుత్ వినియోగదారుల సదస్సును పరిష్కార వేదన (CGRF) నందు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంతరణ మండలి (TSERC ) వారి నిర్దేశించి ప్రకారం సేవలు నిర్నింపక మిన్నకుండుట, అమల్లో సంగ్రామంగా పరిశీలించే వినియోగదారులకు సత్వర నాయంఅందించబడును. రైతు లుసద్వినియోగంచేసుకోవాలని విద్యుత్ వినియో గదారుల ఫోరం చైర్ పర్సన్ ఎస్. వి. వేణు గోపాల చారి, CGRF, TGNPDCL, వరంగల్, కే.రమేష్, నెంబర్ టెక్నికల్, CGRF TGNPDCL, వరంగల్, ఎస్.దేవేందర్ నెంబర్ ఫైనాన్సర్, CGRF TGNPDCL, వరంగల్, యం. రామారావు ఇండిపెండెంట్ నెంబర్, CGRF TGNPDCL, వరంగల్, డి.రాజేంద్రప్రసాద్ASO, co, కరీంనగర్, ఎస్. రవిAAO, co, హుజూరాబాద్, ఎస్. లక్ష్మ రెడ్డి, డిఇ, ఓపి, హెచ్ 2 బి, కే.శ్రీనివాస్, ADE, ERO, హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధి సైదాపూర్, శంకరపట్నం, హుజూరాబాద్, సైదాపూర్ మండలాల రైతుల సమస్యల పరిష్కారానికి సదస్సు నిర్వహిస్తున్నామని, విద్యుత్ పునరుద్ధరణ కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ల మార్పు, లోఓల్టేజీ హెచ్చుతగ్గులు, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, బిల్లింగ్ సమస్యలు, ఫిర్యాదులకు పరిష్కారిస్తారని, రాతపూర్వక ఫిర్యాదులు ఉదయం 10.30 గం టల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు స్వీకరిస్తామన్నారు. రైతులు, వినియోగదారులు, పూర్వం ఫిర్యాదు చేయుటకు, ఏ విధమైన ఫీజు కానీ లాయర్ ఖర్చులు కానీ లేవు, సంబంధిత విద్యుత్ అధికారులు సమస్య తెలియజేసేదే ఫిర్యాదులకు రసీదు పొందవలెను సమస్యల పరిష్కారం కానిచో పోరం వారికి లిఖిత పూర్వకంగా తగిన ఆధారాలతో తెలుగులో కానీ ఆంగ్లంలో కానీ సమర్పించవచ్చు, స్వయంగా సి.జి. ఆర్.ఎఫ్. ఆఫీస్ వరంగల్ నుండి సంప్రదించిన ఫిర్యాదులు పరిష్కరించవలెను, సెక్షన్ సబ్ డివిజన్ లేదా డివిజన్ ఆఫీస్ పరిధిలో నిర్వహించే ముఖాముఖి సమావేశం ముందు తాపాల ద్వారా చిరునామా ఇంటి నెంబర్ 2558, ముఖ్య తపాలా కార్యాలయం ఎదుట నక్కలగుంట, హనుమకొండ జిల్లా, పిన్ కోడ్ నెంబర్ 506001, ఫోన్ నెంబర్: 08702951551. ఈమెయిల్ ద్వారా cpcgrf@tsnpdcl. in, పోరంలోని అధికారులు ఫిర్యాదు రిజిస్టర్ చేసిన కస్టమర్ చేసి గ్రీవెన్స్ నెంబర్ తో ఫిర్యాదుదారులని రసీదు ఇస్తారు. సంబంధిత అధికారులను సంజాయిషి కోరేరరు. తదుపరి నిబంధనలను అనుకూలంగా తీర్పు ఇవ్వబడుతుంది. వినియోగదారుని వ్యక్తిగతంగా విచారణ కోరినట్టయితే పోరం వారు వినియోగదారుని, విద్యుత్ అధికారులను పోరం ఆఫీస్ కోర్టు హాల్లోకి పిలిపించి విచారించెదరు.




అవసరమైన యాడల క్షత్రియ స్థాయి పరిశీలన కూడా చేసే న్యాయ నిర్ణయించేందురు. పరి పరిస్థితుల దృష్టి ఫిర్యాదుల విచారణ వీడియో కాన్సరెన్స్ ద్వారా చేసుకున్నటకు కమిషన్ వారు అనుమతిని ఇచ్చేయన్నారు. వినియోగదారుని సమస్యల పోరం వారి పరిశీలించి నిర్ణీత కాల వ్యవధి అనగా 45 రోజుల లోపాల పరిష్కారం చేయబడును, లైసెన్స్ దారు అనగా ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ TGNPDCL ఫోరం ఇచ్చిన ఆదేశం అందించి 21 రోజులతో పాటు తప్పనిసరిగా అమలు చేయవలెను, కొన్ని అసాధారమైన కేసులతో లైసెన్సు దారులను విజ్ఞప్తి మేరకు ఆదేశం అమలు చేయుటకు లైసెన్స్ ట్రాన్స్పోర్ట్స్ ఏర్పాటు చేయట వంటి సమస్యలకు 90 రోజుల, ఇతర సమస్యలకు 15 రోజుల్లో సమయాన్ని పోరం పొడగించవచ్చును. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సబ్ డివిజన్, కోడెరోకో, ఎఇ, సబ్ ఇంజనీర్లు, జే.ఎ.ఓ., సైదాపూర్ సిబ్బందులు రైతులు పాల్గొనడం జరిగింది.

## కొడపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

జయభేరి, హైదరాబాద్ :



పాపన్నపేట మండలం కొడపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడారు సేలబస్ ఎంత వరకు అయింది? ఎలా చదువుతున్నారు? హాజరు ఎలా ఉంది అని అడిగారు. సోషల్ మీడియా కు దూరంగా ఉండి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పదవ తరగతి లో100% శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ,విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనకబడి ఉన్నారో తెలుసుకొని వారి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండవీటి ఆరోగ్యం పాఠశాల లోని పరిస్థితులు అవసరాలు సబ్జెక్ట్స్ వారిగా వివరించారు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కొడపాక గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాపన్న పేట మండలం మెదక్ జిల్లా పదవ తరగతిలో 100 % శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ఆదర్శంగా నిలవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం

- Arrive Alive రోడ్డు భద్రతా ప్రచారం & జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం-2026
- “Anti Drunk and Drive” అంశం పై అవగాహన కార్యక్రమం

జయభేరి, మేడిపల్లి :







మేడిపల్లి క్రోమా సెంటర్ వద్ద Arrive Alive రోడ్డు భద్రతా ప్రచారం, జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం-2026లో భాగంగా “Anti Drunk and Drive” అంశంపై మంగళవారం ఉదయం అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. మేడిపల్లి పోలీస్ స్టేషన్ SHO గోవిందరెడ్డి పాల్గొని మద్యం తాగి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాలపై స్థానిక ప్రజలకు వివరించారు. 'మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమైనది. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా అనేక విలువైన ప్రాణాలు రోడ్డుపై పోతున్నాయి. మద్యం ప్రభావంతో డ్రైవర్ స్పందన శక్తి తగ్గిపోతుంది, నిర్ణయ సామర్థ్యం కోల్పోతాడు. చిన్న పొరపాటు కూడా పెద్ద ప్రమాదంగా మారుతుంది.



డ్రంక్ అండ్ డ్రైవ్ కేవలం ఒక చట్టపరమైన నేరం మాత్రమే కాదు, ఇది సమాజంపై చేసే ఘోరమైన దాడి. మీ కుటుంబం కోసం, సమాజ భద్రత కోసం మద్యం సేవించిన తర్వాత వాహనం నడపవద్దు. అవసరమైతే క్యాబ్, ఆటో లేదా స్నేహితుల సహాయం తీసుకోవాలి. రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. హెల్మెట్, సీటుబెల్ట్ వాడకం, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నియమాల పాటింపు ద్వారా మాత్రమే ప్రమాదాలను తగ్గించగలం' సీఐ గోవిందరెడ్డి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో SIలు నర్సింగ రావు, ఉదయ్ భాస్కర్, తిరుపతి ఉన్నారు.



## బోరబండలో దారుణ హత్య

- భార్యను రోకలి బండతో కొట్టి చంపిన భర్త

జయభేరి, హైదరాబాద్ :

బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్లో సోమవారం అర్ధరాత్రి దారుణ హత్య . నిద్రిస్తున్న భార్యను భర్త రోకలి బండతో తలపై మోదడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం.. రాజీవ్ గాంధీ నగర్కు చెందిన రొడ్డె సరస్వతి (32), గృహిణి, భర్త రొడ్డె అంజనేయులు (43)తో కలిసి నివాసం ఉంటోంది. అంజనేయులు భార్యపై పరాయి సంబంధం ఉందని అనుమానిస్తూ తరచూ గొడవ పడేవాడని సమాచారం.పరారీలో ఉన్న భర్త.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఐడిపిఎల్ భూములపై టీజీఐఐసీ ఫిర్యాదు

జయభేరి, కూకట్ పల్లి :

ఐడిపిఎల్ భూములపై తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి కార్పోరేషన్ (టీజీఐఐసీ) బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. 14.2 గుంటల భూమి ఆక్రమణ జరిగిందని కంప్లైంట్ లో పేర్కోంది. దాంతో పోలీసులు ఫిర్యాదు నమోదు చేసారు. పిర్యాదును లీగల్ ఓపినియన్ కోసం పంపారు.

## పారిశుద్ధ కార్మికులకు స్వెటర్లు పంపిణీ

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ నారెడ్ కో సంస్థ అధ్యక్షులు మేక విజయ్ సాయి ఆధ్వర్యంలో అంబర్ పేటలో పని చేస్తున్న జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు అంబర్ పేట ప్లే గ్రౌండ్ లో ఎమ్మెల్సీ కాలేరు వెంకటేష్, స్థానిక కార్పొరేటర్లు, జిహెచ్ఎంసి, పోలీసు అధికారులు కలిసి స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి లో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు పండుగ, ఆదివారం వేళలో డ్యూటీ సమయాన్ని తగ్గించి వారికి చేయూతనివ్వాలని అధికారులను కోరారు. నియోజకవర్గంలో పారిశుధ్య కార్మికులకే కాకుండా ఇక్కడ నివసించే ప్రాంత వాసులకు డబుల్ బెడ్ రూమ్ కొరకు 70 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తే అందరికీ డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించి ఇస్తామని అన్నారు. అంతేకాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జిహెచ్ఎంసి కార్మికులకు మూడుసార్లు జీతాలు పెరిగాయని గుర్తు చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండేళ్లు గడిచిన కూడా ఒక్కసారి కూడా జీతాలు పెంచిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి ప్రారంభ కార్యక్రమాలు చేస్తున్నాము అని చెప్పడమే తప్ప ఇప్పటివరకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. జిహెచ్ఎంసి ఎన్నికలలో ఈ సారి ఎక్కువగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విన్నవించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో మరో మారు బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



## భగాయత్ లో అభివృద్ధి పనులకై కదిలిన యంత్రాంగం..!

- లే అవుట్ లో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డితో కలిసి అధికారుల పర్యటన
- రూ.10 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్, రూ.3 కోట్లతో కమ్యూనిటీ హాల్ ,మరియు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు

జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ భగాయతులో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలకు పరిష్కారం లభించనుంది. ఇదే కాకుండా ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అభివృద్ధి పనులకు మోక్షం లభించనుంది. హెచ్ఎండిఏ లే అవుట్ లో వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ అధికారులు మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి తో కలిసి పర్యటించారు. లే అవుట్ లోని వీధులలో విస్తృతంగా తిరిగారు. దీనికంతటికి ప్రధాన కారణం సోమవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫ్ రాజ్ అహ్మద్ కలిసి లే అవుట్ లోని సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, రహదారుల మరమ్మతులు, తదితర అంశాలను గురించి వివరించడమే. దీంతో హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో భగాయత్ లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డితో కలిసి కాలనీలలో విస్తృతంగా తిరుగుతూ కాలనీ వాసుల సమక్షంలోనే పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి సకాలంలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టుగా అధికారులు తెలిపారు. ఈలోపు రహదారుల మరమ్మతు పనులను చేయించనున్నట్టుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో HMDA డిఈ సత్యప్రసాద్, ఏఈ వెంకటేష్, GHMC డిఈ వెన్నెల్ గౌడ్, ఏఈ రాజ్ కుమార్, ఎలక్ట్రిక్కల్ డిఈ అనిత, సానిటేషన్ ఏఈ పుష్పలత, ఉప్పల్ బాగాయత్ కాలనీ సభ్యులు శ్రీనివాస్ రావు, సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి రాంచందర్ రెడ్డి, వంశీదర్ రెడ్డి, సూర్య గోపాల్, శ్రీపతి రావు, ఈగ సంతోష్ముదిరాజ్, నిధనకవి సుధాకర్, పూజల ప్రభాకర్, సోమ్ జంగయ్య, సల్లా ప్రభాకర్ రెడ్డి, విప్లవ్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, సచిత్, రవీందర్ రావు, చారి, విజయ్, చంద్రశేఖర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, రంగనాథ్, అంజి రెడ్డి, అర్షద్, మహేష్, మూర్తి, వినయ్, దుర్గ ప్రసాద్, నవీన్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు కేటాయించిన భూమికి సుప్రీం కోర్టు తీర్పు వర్తించదు

- మీడియా అకాడమీ చైర్మన్



జయభేరి, ఖమ్మం :

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గత ప్రభుత్వం ప్రత్యేక జీవో, క్యాబినెట్ ఆమోదంతో కేటాయించిన 23.02 ఎకరాల భూమికి సుప్రీంకోర్టు తీర్పు వర్తించదని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమర్పించిన వినతిపత్రానికి స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలోని స్థానిక ఎస్.ఆర్. గార్డెన్లో జర్నలిస్టుల బృందాన్ని కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య స్థానిక మంత్రుల స్థాయిలోనే పరిష్కారమయ్యే అంశమని, ఇందుకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు విలాసం కాదని, జీవన భద్రతకు సంబంధించిన మౌలిక అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ, 23.02 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు వర్తిస్తుందన్న అయోమయం మీడియా అకాడమీ చైర్మన్ వ్యాఖ్యలతో పూర్తిగా తొలగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాలయాపన లేకుండా భూమిని జర్నలిస్టులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, (టీబీజేఏ) జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో జర్నలిస్ట్ అధ్యక్షులు ఉపేందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి కుంభం రవి కుమార్, పట్టణ అధ్యక్షులు గేంటెల కుమార్, కార్యదర్శి నాయిని స్వాతి, ఎలెక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, కార్యదర్శి మల్లెల శిల్ప, సభ్యులు చిన్నంశెట్టి రాంబాబు, కరాటే వేణు, కొండలరావు, జగదీష్, మధు, కందరబోయిన నాగకృష్ణ, శ్రీధర్, సొందుమియా, కిరణ్, పొదిలపు సంతోష్కుమార్, రాకేష్, వేములకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర సందర్భంగా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు



జయభేరి, ఘట్కేసర్ :

GHMC ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ శ్రీశ్రీశ్రీ గట్టు మైసమ్మ అమ్మవారి జాతర ఏర్పాటు పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, డిప్యూటీ కమిషనర్ వాణి, ఆలయ ఏవో భాగ్యలక్ష్మి. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. శ్రీశ్రీశ్రీ గట్టు మైసమ్మ జాతర సందర్భంగా భక్తుల రాకపోకలకు అదేవిధంగా జాతీయ రహదారిపై జరుగుతున్న వంతెన నిర్మాణ పనుల వల్ల వాహనదారులకు ఎలాంటి ఇబంధులు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ ఇన్స్పెక్టర్ బాలస్వామిని, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ ను కోరడం జరిగింది. జాతర సందర్భంగా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ క్లియర్ చేయాలని పలు సూచనలు చేశారు. వారితోపాటు కాంట్రాక్టర్ సత్తిరెడ్డి నీ రోడ్డుపై మట్టిని తొలగించి రోడ్లు క్లియర్ చేయవలసిందిగా కాంట్రాక్టర్ ను కోరడం జరిగింది.



## చిరంజీవి–బాబీ కొల్లి కాంబోపై అంచనాలు కృతి శెట్టి పాత్రపై తొలగిన అనుమానాలు

మెగాస్టార్ చిరంజీవి తాజాగా 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రంతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుని మళ్లీ ఫుల్ ఫామ్‌లోకి వచ్చారు. ఈ సెన్సేషనల్ హిట్‌తో ఆయన మార్కెట్ మరింత బలపడగా, తదుపరి ప్రాజెక్టులపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కబోయే సినిమా ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రానికి యువ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వం వహించనున్న విషయం ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మాస్ యాక్షన్ ఎలిమెంట్స్‌ను ఎమోషనల్ డ్రామాతో మిళితం చేయడంలో బాబీకి ఉన్న అనుభవం కారణంగా, ఈ కాంబినేషన్‌పై ఇండస్ట్రీలో మంచి బజ్ ఏర్పడింది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇటీవల సోషల్ మీడియాలో కొన్ని ఆసక్తికర రూమర్స్ వైరల్ అయ్యాయి. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కృతి శెట్టి ఈ సినిమాలో చిరంజీవి కూతురు పాత్రలో నటించనుందన్న వార్తలు హల్‌చల్ చేశాయి. 'బేబమ్మ'గా గుర్తింపు తెచ్చుకున్న కృతి శెట్టిని మెగాస్టార్ సినిమాలో కీలక పాత్రలో చూడబోతున్నామని అభిమానులు భావించారు. కానీ తాజాగా ఈ రూమర్స్‌పై ఫుల్ క్లారిటీ వచ్చేసింది. పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టమైంది. కృతి శెట్టి ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదని, ఆమె చిరంజీవి కూతురి పాత్రలో నటిస్తుందన్న ప్రచారం కేవలం గాసిప్ మాత్రమేనని తెలుస్తోంది. ప్రస్తుతం హీరోయిన్ ఎంపికపై మేకర్స్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇక సినిమాకి సంబంధించి ఇతర వివరాలు చూస్తే, బాబీ కొల్లి ఈ చిత్రాన్ని పూర్తిగా సాలిడ్ యాక్షన్ డ్రామాగా రూపొందించనున్నట్లు సమాచారం. చిరంజీవిని మాస్ అవతార్‌లో, పవర్‌ఫుల్ పాత్రలో చూపించేందుకు స్క్రిప్ట్‌ను డిజైన్ చేసినట్లు టాక్. అభిమానులు కోరుకుంటున్న వింటేజ్ మెగాస్టార్ ఎలివేషన్స్, యాక్షన్ సీక్వెన్సులు ఈ సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయట. ఈ చిత్రాన్ని కన్నడకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ కే వి ఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో ఈ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని సమాచారం. త్వరలోనే షూటింగ్ షెడ్యూల్, నటీనటుల వివరాలపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. మొత్తంగా చూస్తే, చిరంజీవి–బాబీ కొల్లి కాంబినేషన్‌పై అంచనాలు రోజురోజుకు పెరుగుతుండగా, కృతి శెట్టి పేరుతో వచ్చిన రూమర్స్‌కు మాత్రం ఫుల్ స్టాప్ పడింది.

## 'మహాభారతం'తో దేశం గర్వించాలి



భారతీయ పురాణేతిహాసం 'మహాభారతం' తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని బాలీవుడ్ అగ్ర నటుడు అమీర్‌ఖాన్ అనేక సందర్భాల్లో వెల్లడించారు. ఈ ఏడాదిలోనే ఈ సినిమా తాలూకు ప్రకటన ఉంటుందని అన్నారు. తాజా ఇంటర్వ్యూలో 'మహాభారత' ప్రాజెక్ట్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు అమీర్‌ఖాన్. మహాభారతం అనేక తరాలుగా భారతీయుల సంస్కృతిలో మమేకమైపోయిందని, భావోద్వేగాలపరంగా అదొక మహోన్నతమైన కావ్యమని అమీర్‌ఖాన్ కొనియాడారు. అందుకే ఈ ప్రాజెక్ట్‌పై ఆచితూచి అడుగులు వేస్తున్నానని, అన్నీ పక్కాగా కుదిరిన తర్వాతే ముందుకెళ్తానని చెప్పారు. తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ 'మహాభారతం' నా చిరకాల స్వప్నం. ఎప్పటికైనా ఆ కలను నెరవేర్చుకుంటా. అదొక గొప్ప బాధ్యత. మహాభారతం భారతీయుల రక్తంలో ఇమిడిపోయింది. భగవద్గీత, మహాభారతం చదవని భారతీయులు ఎక్కడా కనిపించరు. ఏదో ఒకరోజు భారతీయులందరూ గర్వించేలా 'మహాభారతం'ను వెండితెర దృశ్యమానం చేస్తా. హాలీవుడ్‌లో లార్డ్ ఆఫ్ ది రింగ్స్, అవతార్ వంటి భారీ సినిమాలొచ్చాయి. వాటన్నింటికి మహాభారతం అమ్మలాంటిది' అని అన్నారు. గత ఏడాది ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మహాభారతం తన చివరి చిత్రమని, ఈ ప్రాజెక్ట్ కోసం సర్వశక్తులు ధారపోస్తానని అమీర్‌ఖాన్ పేర్కొన్నారు.,

## అవన్నీ అబద్ధాలే..



తాజాగా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రంతో కెరీర్‌లో తొలి విజయాన్ని అందుకున్నది తెలుగమ్మాయి డింపుల్ హయాతి. త్వరలో మరికొన్ని సినిమాలతో ఈ అందాలభామ సందడి చేయనున్నది. ఇదిలావుంటే.. డింపుల్ హయాతి వివాహిత అని, తన భర్త పేరు డేవిడ్ అని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఈ విషయంపై ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు డింపుల్ స్పందిస్తూ, తన పెళ్లి గురించి క్లారిటీ ఇచ్చింది. 'నాకు పెళ్లి అయ్యిందంటూ గతంలో చాలామంది రాశారు. అవన్నీ అబద్ధాలే. నేను అవివాహితను. ఇలాంటి వార్తలు నా కెరీర్‌ని ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. అందుకే వివరణ ఇస్తున్నా.' అని చెప్పుకొచ్చింది డింపుల్ హయాతి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ సమాధానం వైరల్ అవుతున్నది.

## హీరోయినే అసలు విలన్.. కట్ చేస్తే..



రుక్మిణి వసంత్.. ఇప్పుడు దేశవ్యాప్తంగా మారుమోగుతున్న పేరు. సప్త సాగరాలు దాటి సినిమాతో కన్నడలో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత ఆమె పేరు ఎక్కువగా వినిపించింది. దీంతో తెలుగు, తమిళం, కన్నడ భాషలలో వరుస అవకాశాలు క్యూ కట్టాయి. అదే సమయంలో ఆమె కెరీర్ ప్రారంభంలోనే నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించింది. మొదట్లో ఆ పాత్ర పోషించడానికి చాలా భయపడిందట. తన కెరీర్‌ను దెబ్బతీస్తుందని రుక్మిణి టెన్షన్ పడిందట. కానీ అదే సినిమా భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా రుక్మిణి కెరీర్ మలుపు తిప్పింది. ఆ సినిమా పేరు కాంతార చాప్టర్ 1. కన్నడ హీరో రిషబ్ శెట్టి తెరకెక్కించిన ఈ చిత్రం ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా అవకాశం గురించి రుక్మిణి వసంత్ మాట్లాడుతూ.. "నాకు చాలా కష్టమైన నిర్ణయం. కాంతర లాంటి సినిమాకు ఆఫర్ రావడం చాలా పెద్ద విషయం. రిషబ్ శెట్టి సర్ నన్ను దాని కోసం పిలిచినప్పుడు, నేను చాలా సంతోషించాను. కానీ ఆ సినిమాలో నువ్వే విలన్ అని ఆయన అన్నారు. ఇది విన్నప్పుడు, నేను అయోమయంలో పడ్డాను. ఒకింత ఒత్తిడికి గురయ్యాను. మూస పద్ధతి కాకుండా సరికొత్తగా ప్రయత్నించాలని నిర్ణయించుకున్నాను. కొన్ని పాత్రలు చేయవద్దని.. లేదా ఆ రకమైన పాత్రలు వద్దు అని చెబుతుంటారు. ఒక నటిగా నిర్దిష్ట జోన్ లో ఉండాలని వింటుంటాం. ఆ తర్వాత కాంతార సినిమాకు ఒప్పుకున్నాను. సంవత్సరం భయపడలేదు. కానీ విడుదల సమయం దగ్గరపడినప్పుడు భయం కలిగింది. ఈ సినిమా నా భవిష్యత్తుపై ప్రభావం చూపిస్తుందా ? అని టెన్షన్ పడ్డాను. కానీ కాంతార తర్వాత నాకు ప్రశంసలు వచ్చాయి" అంటూ చెప్పుకొచ్చింది.

## తర్వాత బాలకృష్ణతోనేనా?



గత ఏడాది సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం'తో సందడి చేసిన దర్శకుడు అనిల్ రావిపూడి.. మొన్న సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్ గారు'తో రీజనల్ రికార్డులన్నింటినీ తుడిపెట్టేశారు. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వచ్చే ఏడాది సంక్రాంతిని కూడా ఈ యంగ్ ఎనర్జిటిక్ డైరెక్టర్ టార్గెట్ చేసినట్టు ఫిల్మ్ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నది. మరి వచ్చే ఏడాది సంక్రాంతికి అనిల్ ఏ హీరోతో వస్తారు? అనే వివరాల్లోకెళ్తే.. 'విశ్వంభర' ప్రమోషన్స్ పూర్తి చేసి, శ్రీకాంత్ ఓదెల సెట్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సమాయత్తం అవుతున్నారు మెగాస్టార్ చిరంజీవి. ఆ తర్వాత లైన్లో బాబీ ఎలాగూ ఉన్నాడు. వెంకటేష్ విషయానికొస్తే.. ప్రస్తుతం ఆయన 'ఆదర్శకుటుంబం' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా మే చివర్లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇక వెంకీతో అనిల్ జూన్‌లో షూటింగ్ ప్రారంభించినా సంక్రాంతికి రావడం కష్టం. ప్రభాస్, తారక్, బన్నీ, చరణ్, నానీ వీళ్లంతా ఆల్రెడీ వారివారి ప్రాజెక్టులతో బిజీబిజీ. రెండుమూడేళ్ల పాటు వాళ్ల డైరీలన్నీ నిండిపోయి ఉన్నాయి.

మరి వెంటనే షూటింగ్ అంటే అనిల్‌కి దొరికే హీరో ఎవరు? అంటే ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్న పేరు 'నందమూరి బాలకృష్ణ'. నిజానికి మలినేని గోపీచంద్ దర్శకత్వంలో బాలయ్య ఓ సినిమా చేయాలి. ప్రారంభోత్సవాన్ని కూడా జరుపుకున్న ఈ సినిమా.. సెట్స్‌కి వెళ్లడానికి కాస్త ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోవైపు అనిల్ రావిపూడి దగ్గర బాలకృష్ణకు సరిపడా కథ సిద్ధంగా ఉంది. అన్నీ అనుకూలిస్తే ఈ సినిమా పట్టాలెక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఫిల్మ్ వర్గాల చెబుతున్నాయి. రెండేళ్ల క్రితం బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వచ్చిన 'నేలకొండ భగవంత్ కేసరి' సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలవడంతోపాటు, జాతీయ అవార్డును కూడా అందుకున్న విషయం తెలిసిందే.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**